క్లుప్తంగా

అధ్యాపకుడికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకున్న వీరరాఘవులును అభినందిస్తున్న విజయకుమార్‌రెడ్డి

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో సీఈసీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వీరరాఘవులుకు నెల్లూరు విక్రమసింహపురి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆబె క్ట్ సెగ్మెంటేషన్ అప్రోచ్ ఇన్ వీడియో అనలిటిక్స్ అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు డాక్ట రేట్ లభించినట్లు వీరరాఘవులు తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం కళాశాలలో డైరెక్టర్ వి జయకుమార్‌రెడ్డి, సీఈసీ విభాగం హెచ్‌ఓడీ రాజశేఖర్‌రెడ్డిలు అభినందించారు.

విద్యుత్ సర్వీసులు తీసుకోవాలి



మాట్లాడుతున్న డ్వామా ఏపీడీ వరప్రసాద్

గూడూరురూరల్: వైఎస్సార్ జలకళ పథకం ద్వారా బోర్లు తవ్వుకున్న లబ్ధిదారులు త్వరితగ తిన విద్యుత్ సర్వీసులను తీసుకోవాలని డ్వా మా ఏపీడీ వరప్రసాద్ కోరారు. గూడూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మం డలంలోని జలకళ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ వరప్ర సాద్ మాట్లాడుతూ గూడూరు మండలంలో వైఎ స్సార్ జలకళ పథకం కింద 95 బోర్లు తవ్విం చామని చెప్పారు. బోర్లు తవ్వించుకున్న రైతులు విద్యుత్ కనెక్షన్లు తీసుకుంటే వారికి ఉచితంగా ప్రభుత్వం నుంచి రూ.70 వేలు విలువ చేసే 5 హెచ్‌పీ సబ్‌మెర్సిబుల్ మోటార్లను అమర్చుతా మన్నారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించాలి



సామగ్రి పంపిణీ చేస్తున్న వాసవీక్లబ్ నిర్వాహకులు

పెళ్లకూరు: విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షల్లో అ త్యుత్తమ ఫలితాలు సాధించాలని నాయుడుపేట వాసవీ క్లబ్ గౌరవాధ్యక్షుడు పెసల జయరాజ్‌గో పాల్ అన్నారు. మంగళవారం దివంగత పారిశ్రా మిక వేత్త పెసల జయప్రకాష్‌గుప్త జయంతిని పుర స్కరించుకుని తాళ్వాయిపాడు జెడ్పీ హైస్కూల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వాసవీ క్లబ్ సభ్యులు హరిప్రసాద్, గురుచరణ్, శ్రీకర్, తాతభగవాన్, సురేంద్రనాథ్‌గుప్త, హెచ్‌ఎం దొర స్వామి పాల్గొన్నారు.

పక్కాగా ఉపాధి పనులు



పనులను తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ

దక్కిలి: ఉపాధిహామీ పథకం పనులను పక్కాగా చేయాలని ఎంపీడీఓ ప్రసన్నకుమారి తెలిపారు. మండలంలోని దక్కిలి, సంగనపల్లెలో జరుగు తున్న ఉపాధిహామీ పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. పనులు చేస్తున్న కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం సంగనప ల్లెలో ఉపాధిహామీ పథకం కింద రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటలను సందర్శించారు.

వేడుకగా నగరోత్సవం



నగరోత్సవంలో నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు

నాయుడుపేటటౌన్: పట్టణంలో మంగళవారం త్యాగరాజ స్వామివారి నగరోత్సవం వేడుకగా జరిపారు. స్థానిక నాయీ బ్రాహ్మణ సంఘం నా యకులు సారథ్యంలో తిమ్మాజికండ్రిగ సమీ పంలోని స్వర్ణముఖి నది తీరంలో ఉన్న త్యాగ రాజస్వామి ఆలయం వద్ద మంగళవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయీ బ్రాహ్మణ సం ఘం నాయకులు, త్యాగరాజ స్వామి భక్త బృం దం తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా

దొరవారిసత్రం: వేణుంబాకం సమీపంలో జాతీ య రహదారిపై ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణి స్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు స్వల్పగాయాలతో బయటపడిన ఘటన మంగ ళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కోటకు చెందిన ఓ కుటుంబం భార్యా భర్తలతోపాటు వారి ఇద్దరు పిల్లలు చెన్నైలోని గుమ్మిడిపూడికి కారులో బయలుదేరారు. వేణుం బాకం రోడ్డు వద్దకు వచ్చే సరికి కారు అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ఆ కారులో ప్రయా ణించేవారందరికీ స్వల్పగాయాలయ్యాయి. ఈ సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

గ్రామీణ ఆరోగ్య కేంద్రం.. ముంగిటే వైద్యం

రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోంది. రూ.కోట్ల నిధులు వెచ్చించి వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను కార్పొరేట్ హంగులతో ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వాస్పత్రి అంటేనే పారిపోయే పరిస్థితుల నుంచి ప్రభుత్వ వైద్యం కోసం వెతుక్కుంటూ వచ్చే పరిస్థితులు కల్పిస్తోంది.

- మండలానికి 8 వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు
- శరవేగంగా నిర్మాణం
- ఇప్పటికే రెండు ప్రారంభం
- మరో ఆరు వివిధ దశల్లో పనులు

ఓజిలి: మండలంలో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వంమొత్తం 8 వైఎస్సార్ హె ల్త్ క్లినిక్‌లు మంజూరు చేసింది. ఒక్కో ఆరోగ్య కేం ద్రానికి రూ.17.50 లక్షలు నిధులను కేటాయించిం ది. ఇందులో ఇప్పటికే రెండు కేంద్రాల భవనాల పనులు పూర్తి అయ్యాయి. మిగిలిన ఆరు కేంద్రా లకు భవనాలు మంజూరు కాగా ఆ పనులు వివిధ దశల్లో సాగుతున్నాయి. మండలంలో మొత్తం 49 గ్రామాలు, 26 పంచాయతీలున్నాయి. ఈ పంచా యతీల పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్యం అం దించడానికి 8 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రా లను మంజూరు చేసింది. మండలంలోని ఆర్మేని పాడు, చిలమానుచేను గ్రామాల్లో ఇప్పటికే ఈ కేం ద్రాలు ప్రారంభమయ్యాయి. మరో ఆరు వివిధ దశల్లో నిర్మాణాలు సాగుతున్నాయి. మాచవరంలో ఆరోగ్యకేంద్రం భవనం పనులు పూర్తి కావడంతో ప్రారంభానికి ముస్తాబవుతోంది. ఇనుగుంటలో ఆరోగ్యకేంద్రం శ్లాబు వరకు చేశారు. ఫ్లోరింగ్, టైల్స్ పెటింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి.



ఆర్మేనిపాడులోని వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లినిక్

కురుగొండ రూప్‌లెవల్, గ్రద్దగుంట, కర్రబల్ల వోలు, వెంకటరెడ్డిపాళెం గ్రామాల్లో కేంద్రాలు పునా దుల దశలో నిర్మాణ పనులు ఉన్నాయి. ఈ నిర్మా ణాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రజ లకు నాణ్యమైన వైద్యం గ్రామాల్లోనే అందుతుంది. పట్టణాలకు వెళ్లాల్సిన బాధలు తీరుతాయి. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంది వైద్య సేవలు అందిస్తారు.

త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి



ప్రభుత్వం గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైఎ స్సార్ విలేజ్ హెల్త్‌క్లినిక్‌లను నిర్మిస్తోంది. ఈ కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నాం. చిలమానుచేను, ఆర్మేనిపాడు గ్రామాల్లో కేం ద్రాలు పూర్తి కావడంతో ప్రారంభించాం. మిగిలిన భవనాలు త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. **-రజనీకాంత్ , ఎంపీడీఓ, ఓజిలి**

ముస్లింలతో చక్కటి అనుబంధం

గూడూరురూరల్: తన తండ్రి దివంగత బల్లి దుర్గా ప్రసాద్‌రావుకు ముస్లింలతో చక్కటి అనుబంధం ఉందని ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం పట్టణంలోని హజరత్ సయ్యద్ హాషిం హుస్సేనీ దర్గా వద్ద నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మె ల్సీ అప్పట్లో తన తండ్రి బల్లిదుర్గాప్రసాద్‌రావు ముస్లిం పెద్దలు రియాజ్ అహ్మద్ కోరిక మేరకు షాదీ మంజిల్ నిర్మాణంతోపాటు అనేక సమస్య లను పరిష్కరించారని తెలిపారు. దర్గా ముస్లిం వెల్ఫేర్ కమిటీ గౌరవాధ్యక్షుడు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్క రినీ అక్కున చేర్చుకున్న ఘనత దివంగత బల్లి



షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి

దుర్గాప్రసాద్‌రావుదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ముజావర్ మగ్దూమ్, సీనియర్ నాయకులు మొహమ్మద్ అన్వర్, షాదీ మంజిల్ అధ్యక్షుడు అబ్దుల్ గఫూర్, షానవాజ్, ప్రభాకర్, సందా నీబాషా, యస్దాని తదితరులు పాల్గొన్నారు.

జాతరపై సీఎం నిర్ణయం చారిత్రాత్మకం

వెంకటగిరి: గ్రామశక్తి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. 24వ వార్డు పరిధిలోని మూలసాలివీధి పోలేరమ్మతల్లి ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంక టగిరి పోలేరమ్మతల్లి జాతరను రాష్ట్ర పండుగగా చేయించడంలో నియోజకవర్గ సమన్వయకర్త నేదు రుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కృషి ఎనలేనిదని తెలి పారు. పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ జాతరను రాష్ట్ర పండుగ చే స్తున్న నేపథ్యంలో పట్టణంలోని పోలేరమ్మ ఆల యాల వద్ద ఒక్కొక్క రోజు ఒక్కో వార్డు పరిధిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ



పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ

కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ విప్ పూజారి లక్ష్మి, వైఎ స్సార్‌సీపీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షు రాలు డీ రాధమ్మ, జేసీఎస్ కన్వీనర్ పీ ప్రసాద్‌రెడ్డి, జిల్లా సహాయకార్యదర్శి సీ హరికృష్ణ, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, కౌన్సిలర్లు, నేతలు కె రామయ్య, సుబ్బయ్య, సతీష్, సురేష్, పోలయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

వెంకటగిరి: మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్క రించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మం గళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వడ్డిప ల్లి చెంగయ్య, నాయకులు సుబ్బయ్య, ప్రసాద్, మణి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకోవాలి

ఓజిలి: 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీల్లో పాల్గొనద లచిన క్రీడాకారులు ఆయా సచివాలయంలోని పం చాయతీ కార్యదర్శులు వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఎంఈఓ శైలజ పేర్కొన్నారు. మం డల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం మం డల అధికారులు, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో 17–25 ఏళ్ల వయస్సు గల యువతీయువకులకు వాలీబా ల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖోఖో, క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివరామసుబ్బయ్య, ఎంపీడీఓ రజనీ కాంత్, హెచ్‌ఎం, పీడీలు పాల్గొన్నారు.

కార్మికుల నిరసన

చిల్లకూరు: జాతీయ రహదారి పారిశుద్ధ్య విభాగం లో పని చేసే కార్మికులను ఉన్నపళంగా తొలగించ డంపై 20 మంది కార్మికులు బేస్ క్యాంపు కార్యా లయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని బూదనంలో ఉన్న స్వర్ణ టోల్ ప్లాజా బేస్ క్యాంప్ కార్యాలయంలో మనుబోలు మం డలం కొమ్మలపూడికి చెందిన 20 మంది కార్మికులు పదేళ్లుగా పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. నాలుగు రోజు క్రితం కాంట్రాక్టు సంస్థ మారడంతో ఆ సంస్థ ప్రతినిధులు కార్మికులను పనిలోకి రావద్దని తెలిపారు. దీంతో వారు బేస్ క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

స్థల పరిశీలన

వెంకటగిరి రూరల్: పట్టణంలో బీసీ భవన నిర్మా ణానికి మండలంలోని పెట్లూరు సర్వే నంబర్ 12–1లో ఉన్న 3 ఎకరాలు ప్రభుత్వ భూమిని మం గళవారం గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ పరిశీలిం చారు. ఇందుకు సంబంధించిన వివరాలను తహసీ ల్దార్ పద్మావతి, అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.



పెట్లూరులో భూమిని పరిశీలిస్తున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్

అంగన్‌వాడీల్లో పోషకాహారం



పోషకాహార ప్రదర్శనను పరిశీలిస్తున్న సీడీపీఓ

సైదాపురం: అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం అం దించినట్లు ఐసీడీఎస్ రాపూరు సీడీపీఓ సునంద తెలిపారు. మండల కేంద్రంలోని ఎంఎస్ కాలనీ అంగ న్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను జరుపు కున్నారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోకాహారం పంపిణీ చేసినట్లు చెప్పారు. సూపర్‌వైజర్ రాధిక , కార్యకర్తలు లక్ష్మి, సుజాత, రమణమ్మ, సుదర్శన పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో చండీయాగం

చిల్లకూరు: పౌర్ణమిని పురస్కరించుకుని ముత్యాల మ్మ ఆలయంలో చండీయాగం చేశారు. తూర్పుక నుపూరులో ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో ప్రతి పౌర్ణమికి చండీయాగం చేయాలని పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకుని చండీయాగం చేపట్టా రు. ఈ సందర్భంగా అమ్మవారి మూల విరాట్‌కు ప్రత్యేక అలంకరణ చేసి, అనంతరం పలు అభిషే కాలు చేశారు. అనంతరం చండీ యాగంలో పాల్గొనే దంపతులు యాగానికి అవసరమైన పూజా సామ గ్రిని తీసుకుని వచ్చే క్రమంలో ఆలయ అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. యా గం ఏర్పాట్లను ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ సిద్ధా



చండీయాగంలో పాల్గొనేందుకు వస్తున్న భక్తులు

రెడ్డి ఇంద్రసేనారెడ్డి, ఆలయ ఈఓ నవీన్‌కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు దువ్వూరు చంద్రశేఖరరెడ్డి, విష్ణువర్ధనరెడ్డి పాల్గొన్నారు.

జయబాబు సేవలు చిరస్మరణీయం

నాయుడుపేటటౌన్: పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు దివంగత పెసల జయబాబు (జయప్రకాష్) సేవలు చిరస్మరణీయమని ఆ సంఘం రూరల్ అధ్యక్షుడు కే సుబ్రమణి కొనియాడారు. జయబాబు జయంతి సం దర్భంగా పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద జయబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆర్యవైశ్యులతోపాటు అనేకమంది నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీ రాజబాబు, కిషో ర్‌బాబు, రమేష్‌బాబు, నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు నాయకులు గాలి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేకువనే ఇంటి తలుపు తట్టి..



సైదాపురం: వేలిముద్ర తీసుకుని, పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీర్

సైదాపురం: మండలంలోని 31 పంచాయతీల్లో మంగళవారం వేకువజాము నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని వలంటీర్లు ప్రారంభించారు. కొత్తగా మంజూరైన పింఛన్ దారుల ఇళ్ల వద్దకే వెళ్లి వారి ఇం టి తలుపు తట్టి పింఛన్లను పంపిణీ చేశారు.

75 శాతానికి పైగా పంపిణీ

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీలో మంగళ వారం నాటికి 75 శాతానికి పైగా పింఛన్లను పం పిణీ చేసినట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు.



నాయుడుపేటటౌన్: పింఛన్ అందజేస్తున్న వలంటీర్ మైలారి మణెమ్మ

మున్సిపాలిటీలో మొత్తం 4,085 పింఛన్లకుగాను సాయంత్రం వరకు 3,025 వరకు పంపిణీ చేసినట్లు చెప్పారు.

నూరుశాతం పంపిణీ చేయాలి

ఓజిలి: పింఛన్లను నూరుశాతం పంపిణీ చేయాల ని ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 5,487 పింఛన్లుకుగాను 3,054 మం దికి వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేశారన్నారు.

అక్రమ మైనింగ్‌పై దాడులు

సైదాపురం: మండలంలోని దేవరవే మూరు, జోగిపల్లి గ్రామాల్లో మంగళ వారం జిల్లా మైనింగ్ అధికారులతో పాటు విజిలెన్స్ అధికారులు ము మ్మరంగా దాడులు చేపట్టారు. మైనింగ్ డీడీ శ్రీనివాసకుమార్, ఏడీ బాలాజీ నాయక్ క్షేత్రస్థాయిలో అక్రమ తవ్వకాలపై తనిఖీలు నిర్వ హించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ప్రొక్లెయిన్‌తో చేపడుతు న్న తవ్వకాలను అడ్డుకున్నారు. రహదారి కోసం గ్రావెల్‌ను తర లిస్తున్న జేసీబీ, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగిం చారు. అలాగే జోగిపల్లె వద్ద ప్రొ క్లెయిన్‌ను కూడా స్వాధీనం చేసు కున్నట్లు వారు తెలిపారు.

అన్నదమ్ముల్లా ఆదుకున్నారు!

సూళ్లూరుపేట రూరల్: కరోనాతో లాక్‌డౌన్ విధించారు. ఆ సమయంలో బయటకు వెళ్లడానికి కూడా వీలు లేకుండాపోయింది. ఏదైనా జబ్బు చేస్తే మాత్రలు తెచ్చు కునే పరిస్థితి లేదు. ఆ సమయంలోవలం టీర్లు తమ పరిధిలోని ప్రజలకు కరోనా పరీక్షల తోపాటు ఇతర వైద్య పరీక్షలు సైతం చేయిం చారు. గోపాల్‌రెడ్డిపాళెం వలంటీర్ ఎన్.రాజీవ్ క్రాంతి కరోనా సమయంలో భయపడకుండా ఇం టింటికీ వెళ్లి, ఎవరికి ఏ మందులు కావాలని అడిగి తెలుసుకుని మరీ తెచ్చి ఇచ్చాడు. గ్రామం లో పారిశుద్ధ్య నిర్వహణ పనులు సైతం పర్యవేక్షి స్తూనే వీధుల్లో బ్లీచింగ్ చల్లించాడు. తన పరిధిలోని



గోపాలరెడ్డిపాళెంలో బ్లీచింగ్ చల్లిస్తున్న వలంటీర్ రాజీవ్ క్రాంతి(ఫైల్)

50 ఇళ్లకు రోజూ క్రమం తప్పకుండా సేవలు అంది స్తూ, అందరి బాగోగులు తెలుసుకున్నాడు.

వైద్యసేవలకు సాయం చేశారు



కోవిడ్ సమయాన్ని తలచుకుంటేనే భయమేస్తోంది. ఆ సమయంలో నాకు పక్షవాతం వచ్చింది. కుటుంబసభ్యులు వలంటీర్‌కు తెలియజేశారు. వెంటనే ఏఎ న్‌ఎంను మా ఇంటికి తీసుకువచ్చి వైద్య పరీక్షలు చేయించి, వైద్యం అందజేసేం దుకు అన్ని చర్యలు తీసుకున్నాడు. వలంటీర్లు మాలాంటి వృద్ధులకు ఎన్నో రకా లుగా సాయం చేస్తున్నారు. వలంటీర్ సేవలు చాలా బాగున్నాయి.

-దిబ్బయ్య, గోపాల్‌రెడ్డిపాళెం

సమన్వయంతో అభివృద్ధి సాధ్యం

వెంకటగిరిరూరల్: అందరి సమన్వయంతోనే అభి వృద్ధి సాధ్యమని ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగ ళవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీపీ తనూజారెడ్డి మా ట్లాడుతూ గ్రామస్థాయిలోనే ప్రజాసమస్యల పరి ష్కారానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయవ్య వస్థను ఏర్పాటు చేసి, సుపరిపాలను అందిస్తున్నా రని తెలిపారు. ఈ క్రమంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం నూత నంగా నిర్మించిన ఎంపీడీఓ కార్యాలయ భవనానికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భవనంగా నామకరణం చేసి, త్వరలో ప్రారంభించేందుకు సర్వసభ్య సమా వేశంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఎం పీడీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలి పారు. తహసీల్దార్ పద్మావతి మాట్లాడుతూ రెవె న్యూలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న ఎంపీపీ తనూజారెడ్డి

వైస్ ఎంపీపీ బీ సుధాకర్ మాట్లాడుతూ నాడు–నేడు ద్వారా కళవలపూడి పాఠశాల నిర్మాణానికి సామగ్రి వచ్చినా పనులు ఇంకా ప్రారంభించకపోవ డంతో సిమెంట్ చెడిపోతుందన్నారు. సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు టీ మస్తాన్ మాట్లాడుతూ తమ పంచాయతీలో గతంలో 30 మందికి ఇళ్లు మంజూ రుకాగా వారిలో కొంతమందికి పొజిషన్ సర్టిఫి కెట్‌లు అందజేయలేదన్నారు. కార్యక్రమంలో పీఏ సీఎస్ అధ్యక్షుడు కే వెంకటరత్నంరాజు, సీనియర్ నాయకులు టీ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కనకధార స్తోత్రం

గూడూరురూరల్: పట్టణంలోని పటేల్ వీధిలో ఉన్న శ్రీసాయి సత్సంగ నిలయం విజయదుర్గ ఉప పీఠం లో మంగళవారం శ్రావణ మాసం పౌర్ణమి సంద ర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కనకధార స్తోత్రం , 108 పర్యాయాల హోమం వైభవంగా నిర్వహిం చారు. సత్సంగ నిలయం నిర్వాహకులు కోట సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో వేదపండితుల ఆధ్వ ర్యంలో హోమాలు వైభవంగా జరిపారు. భక్తులు



హోమం చేస్తున్న అర్చకులు

అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టం

చిల్లకూరు: తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠమని ఐసీడీఎస్ సీడీపీఓ మహబూబీ అన్నారు. తల్లి పాల వారోత్స వాల్లో భాగంగా తొలి రోజున చిల్లకూరులోని అరుం ధతీయవాడ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు, గర్భిణులకు, తల్లిపాల విశిష్టతపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏసీడీపీఓ జ్యోతికిరణ్మయి, సూపర్‌వైజర్ నాగి శెట్టి రేణుక, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇందిర, కమ ల, పెంచలమ్మ,ప్రసన్న,అలేఖ్య, సుజాత పాల్గొన్నారు.

ముర్రుపాలతో వ్యాధినిరోధక శక్తి

రాపూరు: పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శారద అన్నారు. నవా బుపేట, ఇందిరాకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహిం చారు. ఆమె మాట్లాడుతూ ముర్రుపాల తాగిం చడంతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంద న్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సుభాషిణి, ఆది లక్ష్మి పాల్గొన్నారు.

అదుపుతప్పిన కారు.. ఆరుగురికి గాయాలు

తడ: జాతీయ రహదారిలో మంగళవారం కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న పల్లపు ప్రాంతం లోకి దూసుకు వెళ్లిన ఘటనలో ఆరుగురికి గాయాల య్యాయి. స్థానికుల కథనం మేరకు.. హైదరాబా ద్‌కు చెందిన ఆరుగురు యువకులు పాండిచ్చేరిలో ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి హైదరాబాద్‌కి ఇన్నోవా కారులో వెళుతున్నారు. కారు అక్కంపేట దాటిన తరువాత గేదె అడ్డు రావడంతో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న పది అడుగుల లోతు ఉన్న పల్లపు ప్రాంతానికి దూసుకువెళ్లింది. ఈ ప్రమాదం లో అశోక్, నిషీద్‌కు తీవ్ర గాయాలు కాగా మిగిలిన నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను హైవే అంబులెన్స్ సిబ్బంది సూళ్లూ



రుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.